# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 29 డిసెంబర్ 2024 | ■ 10 పేజీలు




## క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలి

● సీఎం కప్ పోటీల్లో గెలిచి జిల్లాకు కప్ తీసుకురావాలి ● ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



# టీచర్ల సమ్మెబాట.. విద్యార్థుల ఇంటిబాట

- ఆగని సమ్మె... సాగని చదువులు
- 19వ రోజుకు చేరిన ఉద్యోగుల సమ్మె
- సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరుబాటతో స్తంభించిన విద్యావ్యవస్థ
- కేజీబీవీలో నిలిచిన బోధన
- మూతపడిన ఎమ్మార్సీ కార్యాలయాలు
- ఇప్పటికే టెన్త్ పరీక్ష షెడ్యూల్ విడుదల
- సిలబస్ పూర్తికాక ఒత్తిడిలో విద్యార్థినులు
- ప్రభుత్వం పట్టించుకోవాలని విజ్ఞప్తి
- మరోమారు విద్యకు దూరమవుతున్న డ్రాప్ అవుట్ పిల్లలు
- అయోమయంలో విద్యార్థులు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

డిమాండ్లు నెరవేర్చాలని సమగ్ర శిక్ష. ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమ్మెబాటపట్టారు. 19 రోజులుగా బోధన సిబ్బంది పాఠశాలలకు రావడం లేదు. దీంతో విద్యాబోధన చేసేవారు లేక పాఠాలు నష్టపోతున్నారు. భోజనంపై పర్యవేక్షణ కరువవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. బోధన ఆగిపోవడం, భోజనం నాసిరకంగా మారడంతో విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. సారంగాపూర్ మండలం జామ్, దిలావర్పూర్ గ్రామంలోని కేజీబీవీల విద్యార్థులు శనివారం ఇంటిబాట పట్టారు. చదువులు సాగడం లేదని, భోజనం సరిగా ఉండడం లేదని, పురుగుల అన్నం పెడుతున్నారని పిల్లలు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు పాఠశాలల వద్దకు చేరుకున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో ఎంఆర్సీలు మూతపడ్డాయి. జిల్లా కార్యాలయానికి వెళ్లే ఆన్‌లైన్ సమాచారం నిలిచిపోయింది. కేజీబీవీలో బోధన ఆగింది. తమ డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె 19వ రోజుకు చేరింది. చాలీచాలని జీతాలతో ఆర్థికంగా చితికిపోతున్నామని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే 10వతరగతి పరీక్ష టైం టేబుల్ రావడంతో కేజీబీవీ విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. తమ పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కేజీబీవీలో జరిగింది ఫుడ్ పాయిజన్ కాదు



- 10 మంది విద్యార్థినులకు అస్వస్థత
- ఉడకని అన్న తినడమే ఘటనకు కారణం..

నిర్మల్ జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ కేజీబీవీ విద్యార్థులు అనారోగ్యంపై అధికారులతో విచారణ జరపగా, వారి నివేదిక ప్రకారం సదరు విద్యార్థులు గ్యాస్టిక్ సమస్యతో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరారని కలెక్టర్ తెలిపారు. దీనికి ఎటువంటి ఫుడ్ పాయిజన్ కారణం కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిందన్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కలెక్టర్ అన్నారు.



## కోలాం గిరిజనులకు బాసటగా నిలిచిన ఖానాపూర్ ఎమ్మెల్యే

కుటుంబ సభ్యులతో కలసి కొలాం ఆదివాసీలకు దుప్పట్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సమతలగుండం గ్రామంలోని నిరుపేద కొలాం ఆదివాసీలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆయన సతీమణి వెడ్మ దృపద మానవతా ధ్రుక్పతంతో నిరుపేదలకు చలి తీవ్రత నుంచి రక్షించుకునేందుకు దుప్పట్లతో పాటు నూతన వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరగడంతో నిరుపేద ఆదివాసీ కోలాం గిరిజనులకు చలి నుండి రక్షించుకునేందుకు దుప్పట్లతో పాటు వారికి నూతన వస్త్రాలు అందించడం జరిగిందన్నారు.

## విహారయాత్రలో.. విషాదం



- కర్ణాటకలోని మైసూరు వద్ద అదుపుతప్పి కారుబోల్తా
- ప్రమాదంలో ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- మృతుల్లో మంచిర్యాల జిల్లా యువకుడు సందీప్

## నిర్మల్‌లో వివాహితపై లైంగికదాడి

- భర్తతో గొడవపడి బయటకు వచ్చిన మహిళ
- లాడ్జీకి తీసుకెళ్లి ఓ వ్యక్తి అఘాయిత్యం
- బాధితురాలికి జిల్లా ఎస్పీ జానకీ షర్మిల పరామర్శ
- లైంగిక దాడి ఘటనపై మంత్రి సీతక్క ఆరా..!
- నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని ఎస్పీ జానకీ షర్మిలకు మంత్రి సీతక్క ఆదేశం..



## ఇటిక్యాలపహాడ్ ప్లాంటేషన్ సమీపంలో పులి సంచారం

పులి కదలికలు ఉన్నట్లు అధికారులు గుర్తింపు

## 15శాతం పెరిగిన కేసులు

- జిల్లాలో ఈ ఏడాది 1207కేసులు నమోదు
- వార్షిక నివేదిక విడుదల చేసిన ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు
- గత ఏడాదితో పోల్చితే నేరాలు తగ్గాయన్న ఎస్పీ



# జిల్లాలో భిక్షాటన నియంత్రణకు చర్యలు చేపట్టాలి





**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)
భిక్షాటన నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్ట ణంలోని బాలల సంక్షేమ కమిటీ కార్యాలయాన్ని ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సందర్శిం చారు. జిల్లాలో కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, బాల్యవివాహాల నియంత్రణ, అనాథ బాలల గుర్తింపు, తదితర అంశాలపై సిడబ్ల్యుసి సభ్యులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జనవరి 01 నుండి భిక్షాటన నియంత్రించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. భిక్షాటన నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలనీ సూచించారు. పట్టణాలలోని ముఖ్య కూడలలో భిక్షాటన చేస్తున్నా వారిని గుర్తించి, పునరావాస కేంద్రాలను తరలించాల న్నారు. పునరావాస కేంద్రాలలో భిక్షగాళ్లకు ఆశ్రయం, ఆహా రం, విద్య, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిం చాలని తెలిపారు. భిక్షాటనను నియంత్రించేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. భిక్షాటనను ప్రోత్స హించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి భిక్షాటన నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు చేసిన, ప్రోత్స హించిన సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మురళి, సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నాయకుడు
# వెంకటస్వామి మృతి

బెల్లంపల్లి, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)



బెల్లంపల్లి పట్టణం గాంధీనగర్ గొల్ల గూడెంకు చెందిన సిపిఐ నాయకుడు గుండా వెంకట స్వామి (47) అనారోగ్యంతో శని వారం మృతి చెందాడు. దీంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సిపిఐ, ఏఐ టియూసి నాయకులు ఆయన మృతదేహం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ఇండ్ల నిర్మాణ పనులను వేగిరం చేయాలి
### అదనపు కలెక్టర్ దీపక్ తివారి...

కాగజ్‌నగర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)
జిల్లాలోని కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సాధించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇండ్లలో విద్యుత్, తాగునీటి వసతి పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు నిరం తరం పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు. అనంతరం కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామం లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలిం చారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారుల వివరా లను స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన నిరుపేదలకు లబ్ది చేకూరే విధంగా అధికారులు వివరాల నమోదులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయితీ కార్య దర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత..

సారంగాపూర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)
మండలంలోని కొట్టల(బి) గ్రామానికి చెందిన పాతెర దేవా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలో గల రైతు పరస్పర సహకార సంఘం (మ్యాక్స్) ఆధ్వర్యంలో శనివారం బాధిత రైతు కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మ్యాక్స్ సంఘం అధ్యక్షులు నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు అయిరబోజ రెడ్డి పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికుల ధర్నా






ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)
గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేత నాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. శనివారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక ్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఆరు నెలల నుంచి వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవో నంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి కేటగిరి వారీగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అధి కారంలో లేని సమయంలో సీతక్క గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చార న్నారు. ఇప్పుడు గ్రామా భివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కూడా సమస్యల గురించి మాట్లాడడం లేదన్నారు. మంత్రి స్పందించి పెండింగ్ వేతనాలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యా మలదేవిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయ కులు కిరణ్, విలాస్, అరవింద్, రవీ, శంకర్, రాజు, ఇం ద్రజ్, లస్మన్న, వినేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు బాధ్యతాయుతంగా
# విధులు నిర్వహించాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**



ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)
పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీని వాసరావు సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏఎస్పీ ప్రభాకర్ రావుతో కలిసి నెలవారీగా నేర సమీక్షా సమావేశం నిర్వహించా రు. స్టేషన్‌లలో కేసు పెండింగ్ లేకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడపడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. అలాగే జూదంతో పాటు మత్తు పదార్థాలు, బియ్యం అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. అలాగే నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.



## డిసెంబర్ తర్వాత పత్తి
# పంటను పొడిగించవద్దు..
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



జైనాథ్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)
డిసెంబర్ నెల అనంతరం పత్తి పంటకు గులాబీ రంగు పురుగు నష్టాన్ని కలి గించే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా రైతులు డిసెంబర్ నెల తర్వాత పత్తి పంటను పొడిగించకుండా నీటి వసతి ఉన్న వారు వేరే పంటలను సాగు చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జైనాథ్ మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో పత్తి పంటను జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాస్త్ర వేత్తలు, వ్యవసాయాధికారులతో శనివారం పరిశీలించారు. శాస్త్రవేత్తల ద్వారా పత్తి పంటలలో వచ్చే మార్పులు వాటికి నష్టాన్ని కలిగించే పలు అంశాలను వ్యవసాయ శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ జిల్లాలో పత్తి పంటను డిసెంబర్ నెల తరువాత గులాబి రంగు పురుగు ఆశించి రైతులను నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున, రైతులు ఎవరు కూడా పత్తి పంటను పొడిగించకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధి కారుల సూచనలు తీసుకుని నీటి వసతి ఉన్న రైతులు వేరే అనుకూల పంటలు వేసుకోవాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త డా.రాజశేఖర్,కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక వ్యవసాయాధికారి విశ్వామిత్ర, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉన్నతి స్థాయికి ఎదుగుతారు

## విద్యార్థి దశనుంచే వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కలిగి ఉండాలి - ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా






**జైనథ్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)** జైనథ్ మండలంలో లక్ష్మీపుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో పాల్గొని బడిపిల్లల కథలు పుస్తకాన్ని ఆవిష్క రించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మధ్యహ్నాం భోజనం, స్టోరేజ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా జైనథ్ మండలం లక్ష్మీ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఆరోగ్య పాఠశాలలో ఆరవ శని వారం టాపిక్ వ్యక్తిత్వ వికాసంపై విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ వ్యక్తిత్వం అనే పదం తరచుగా వ్యక్తి యొక్క కొన్ని మాన సిక లక్షణాలతో ముడిపడి ఉంటుంది, ఉదాహ రణకు, భావన, ఆలోచన, ప్రవర్తన మొదలైన వి విద్యార్థి వ్యక్తిగత అభివృద్ధి యొక్క ప్రాము ఖ్యతను గుర్తించడం ఎందుకంటే మంచి వ్యక్తి త్వం జీవితం పట్ల ఒకరి వైఖరిపై సానుకూల ప్రభావం చూపుతుంది. అదే సమయంలో, ఇది యుక్తవయస్సులో ఒకరి ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుస్తుంది. నేడు, ఆధునిక వి ద్యా వ్యవస్థ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వ్యక్తి త్వాలను అభివృద్ధి చేయడంలో సహాయపడే పద్ధతులను చేర్చడంపై దృష్టి పెడుతుంది. మనలో చాలామంది వ్యక్తిత్వ వికాసం యొక్క ప్రాముఖ్యతను ఇప్పటికే గుర్తించినప్పటికీ, మం చి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి విద్యార్థులలో నై పుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలో అర్థం అయ్యేలా వారికి తెలియజేయలని, పిల్లలు మంచిగా చదువు కోవాలంటే ఆరోగ్యంగా ఉంటేనే బడికి వెళతామని, ఆరోగ్యం బాగా లేక పోతే బడికి వెళ్ళలేరు కనుక ఆరోగ్యం పై దృష్టి సారించాలని అన్నారు. మన ఆరోగ్యం బాగాలే కపోతే, బడికి రాకపోతే చదువులో వెనుకబడి పోతాం. మనం చదివేటపుడు పూర్తిగా చదివి అవగాహన చేసుకుంటేనే బడిలో ఉపాధ్యా యుడు చెప్పే యాక్టివిటీస్ ను అవగాహన చేసు కుంటే మన మెదడులో ఉండి పోతాయన్నారు. మనం మంచి స్థాయికి వెళ్ళగలమని విద్యా ర్థులకు హితబోధ చేశారు. మనతో పాటు చుట్టూ ఉన్న వాళ్ళు కూడా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, పెద్ద వాళ్ళ అలవాట్లు పిల్లలపై ప్రభావం చూపిస్తుందని, పిల్లలు పద వతరగతి పాసై ఇంటర్ చదవడానికి బయటకు వెళతారు అక్కడ కూడా మంచి అలవాట్లు వుం డాలని, మన ఇంట్లోనే కాదు ఊరులో కూడా ఆరోగ్య అలవాట్లను కూడా ప్రతి ఒక్కరు అల వరచుకుంటే మంచి సమాజాన్ని నెలకొల్పు తామని ఆన్నారు. శనివారం పేరెంట్స్ మీటింగ్ ఉంటుందని, కుటుంబ సభ్యులకు కూడా మంచి అలవాట్లు రావాలని, చెడు అలవాట్లు గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలు వీటన్నిటి నుండి దూరంగా ఉండాలన్నారు. పిల్లలకు మా నసిక ఒత్తిడి కలగకుండా ఉండాలంటే చదువుకోవడంలో ప్రతి ఉదయం సాయంత్రం రెండు గంటలు కేటాయించి చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చు. నిరంతరం చదివితే మనసుకు ఒత్తిడి ఉండదు. పిల్లలు మొబైల్ కు దూరంగా ఉండాలి. మొబైల్ అలవాటు వలన పిల్లల చదువుపై ప్రభావం పడుతుందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, పాఠశా సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి కప్ గెలవాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)** సీఎం కప్ 2024 లో భాగంగా 2 వ విడత జిల్లా స్థాయి లో విజేతలైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలు పొంది కప్ తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్నా పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారులను ఆయన శనివారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. సందర్భంగా యూని ఫాం టి షర్ట్ లను జిల్లా కలెక్టర్ అందజేసి బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న సీఎం కప్ 2024 లో గ్రామ, మండల,జిల్లా లెవెల్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఈ నెల 26న మొదటి బ్యాచ్ హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాలకు 276 మంది క్రీడాకారులను పంపించడం జరి గిందని తెలిపారు. 2 వ విడత విజేతలైన క్రీడాకారులను 29, 30 వ తేదీల్లో అదే జిల్లాలకు ఆర్టీసీ ద్వారా ఏర్పాటు చేసిన బస్ లలో పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా క్రీడా కారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో గెలుపొంది, విజేతలుగా నిలిచి, క్రమశిక్షణ తో మెలిగి జిల్లాకు మంచి పేరుతో పాటు బహుమతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇందులో డి వై ఎస్ ఓ వెంకటేశ్వర్లు,ట్రైబల్ ఆఫీసర్ పార్థసారథి, వ్యాయామ ఉపాధ్యాయుల దయానంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 76 కోట్ల 36 లక్షల రూపాయలు జమ

## మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతిలాల్...



**మంచిర్యాల, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 319 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 76 కోట్ల 36 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయ డం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 319 కొనుగోలు కేంద్రాల ద్వారా 64 వేల 126 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 19 వేల 220 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 5 వేయి 259 మంది రైతుల ఖాతాలలో 76 కోట్ల 36 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 104 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని, అకాల వర్షాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశం



**చింతలమానేపల్లి, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)** చింతల మానేపల్లి మండలంలోని గూడెం గ్రామపంచాయతీ శివ పెల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ శంభో మహదేవ్ గోటు సమితి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు మన్నె గూడెం శ్రీ బండి ఇస్తారి స్వామి అధ్యక్షతన శనివారం సమా వేశమైనారు. సందర్భంగా గూడెం గ్రామం నుండి శివ పెల్లి గ్రామానికి ఆలయం వరకు నూతన రోడ్డును మంజూరు చేయుటకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఆదిలాబాద్ జిల్లా పార్ల మెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క ద్వారా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కకు దరఖాస్తు చేయనున్నట్లు తెలిపారు. చింతలమానేపల్లి మండలంలోని ఆదివాసి గిరిజనుల భూము లకు రక్షణ కల్పిస్తూ సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయుట గురించి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. కనుకయ్య, మండల అధ్యక్షులు భూష శంకర్, బెజ్జూర్ మండల అధ్యక్షులు శంకర్, ఆత్రం నందరం, ప్రధాన కార్యదర్శి బెజ్జూర్ మండల్ మడవి గిర్మాజి, శివ పెల్లి పటేల్ పోర్సేటి పొట్టి, కోయపెల్లి పటేల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు పెంపు

**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)** ఓపెన్ స్కూల్ వదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాలు పొందేందుకు స్పెషల్ అడ్మిషన్ల గడువు పొదగించినట్లు డీఈఓ ప్రణిత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో చేరేందుకు 24 తో గడువు ముగియగా ఈనెల 30 వరకు పొడగించినట్లు పేర్కొన్నారు. www.Telanganaopenschool.org ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోని అడ్మిషన్ ఫీజు చెల్లించి రశీదు పొంది, సంబంధిత అధ్యయన కేంద్రాలలో అడ్మిషన్ ఫారం ప్రింటౌట్ తో పాటు ధృవపత్రాలను సమర్పించాలని సూచించారు. కావున, అధ్యయన కేంద్రాల కో- ఆర్డినేటర్లు (ప్రధానోపాధ్యా యులు/ప్రిన్సిపల్స్), మండల విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయ సిబ్బంది ఈ విషయమును విస్తృత ప్రచారం చేసి అడ్మిషన్లు పెంచాలన్నారు.

# ఛాయ్ తాగేంతలోపే జీవో ఇస్తానన్న సీఎం ఎక్కడ..?

## ఎస్ఎస్ఏ సమ్మెకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘీభావం



**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఏ గ్రామంలో పోయిన అక్కడ ఓ డిక్లరేషన్ ఇచ్చిందని కానీ దాన్ని అమలు చేయడం లేదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ అన్నా రు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించి సంఘీభావం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. అధికార కోసం కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన విస్మరించారని ఆరోపించారు. ఆయన నిర్లక్ష్యం కారణంగా చదువులు చెప్పే ఉపాధ్యాయులు రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. తెలంగాణ వచ్చిన తరువాత మాజీ సీఎం కేసీఆర్ చాలా హామీలు అమలు చేశారని, కొన్ని పూర్తి కాల లేక న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం మేమే రాగానే ఇది చేస్తాం.. అది చేస్తామని అనేక హామీలు ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. గతంలోనే ఉన్న ఉద్యోగుల భర్తీ నోటిఫికేషన్ను పూర్తి చేసి తాము చేసినట్టు గొప్పలు చెబుతున్నారని ఆరోపించారు. మాట్లాడితే కేసీఆర్ రావాలని అసెంబ్లీలో చెబుతున్న సీఎం ఇచ్చిన హామీలపై దృష్టి లేదని ఆరోపించారు. సమ్మె చేస్తున్న ఉద్యోగుల కోరిక మేరకు దీక్ష శిబిరం నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చేరవాణిలో మాట్లాడి మద్దతు, భరోసా కల్పించారు. రూ. 50వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు తిరుమల గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట

## ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

తమను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది. శనివారం ఈ సమ్మె 19వ రోజుకు చేరుకోగా కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి వినూత్న నిరసన తెలిపారు. గత 19 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర అధికార ప్రతినిధి పడల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరం సింగ్, పార్ధసారథి, దేవదర్శన్, ప్రకాష్, ప్రియంక, రాజన్న, శ్రీకాంత్, బోజన్న పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

**జైపూర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఏసీపీ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి సిబ్బం దికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడు తూ సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మెలగాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతీ పోలీసు హెల్మెట్ ధరించాలన్నారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రంగా ఉండడంతో అభినందించారు. సీఐ వేణుచందర్, ఎస్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.



### రైతులకు నష్టం జరగకుండా చూడాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్న భావంతర్ భూగ్తాన్ యోజన పథకం వల్ల రైతులకు నష్టం చేకూరుతుందని అఖిలపక్ష రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దత్తాత్రి పేర్కొన్నారు. ఈ విషయమై శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటీవల ఢిల్లీలో నీతి అయోగ్ మెంబర్ రమేష్ చాంద్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులు, రైతులు రాష్ట్ర ప్రభుత్వాలు హాజరై రైతులకు సంబంధించిన విషయాలను చర్చించారని పేర్కొన్నారు. ముఖ్యంగా పత్తి రైతుల గురించి చర్చించి ఈ సంవత్సరం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు కొనుగోలు కోసం భావంతర్ యోజన పథకం ప్రారంభించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పథకం విధివిధానాలు తెలుపకుండా ప్రారంభిస్తే రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల కోసం నమోదు చేసుకోవాలి

**ముథోల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో అర్హత కలిగిన వారు తమ పేరు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో శివకుమార్ తెలిపారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హత కలిగి ఉండి, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారిలో సర్వే జరుగని వారు మరల మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో డాటా ఎంట్రీ చేయడంలో దొర్లిన తప్పుల కారణంగా సర్వే జరుగని వారు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలనలో ఇచ్చినటువంటి రసీదుతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ జత చేసి మండల పరిషత్ ఆభివృద్ధి కార్యలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.







## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోండి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక, మొరం అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తవ్వకాలను గుర్తించి, పూర్తి స్థాయిలో నిర్మూలించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను కేవలం నిబంధనల మేరకు మాత్రమే సేకరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఆ నిర్మాణాల గుత్తేదారులకు తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆయా నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుక వివరాల నివేదికలను అందజేయాలని సూచించారు. నివేదికల ప్రకారమే ఆయా శాఖలో జరుగుతున్న నిర్మాణాలకు ఇసుక సరఫరా చేయబడుతుందని, గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను కొనుగోలు చేయరాదని ఆదేశించారు. కొన్ని చోట్ల నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాగే అటవీ ప్రాంతాల్లో మొరం తవ్వకాలు కూడా విచ్చల విడిగా పెరిగాయన్నారు. దీనిపై సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఇసుక అక్రమ తవ్వకాలను, రవాణాను అరికట్టాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసుల నమోదుకు కూడా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీం దర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు శంకర య్య, అశోక్ కుమార్, సందీప్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి లేఅవుట్ కమిటీ ఏర్పాటు



**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ తెలంగాణ మున్సిపల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ (లేఅవుట్ అండ్ సబ్-డివిజన్) రూల్స్, లే అవుట్‌ల ఆమోదం కోసం జిల్లా స్థాయి లేఅవుట్ కమిటీతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తన ఛాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కమిటీలో ఆర్డీవో ఆర్అండ్‌బి, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు కమిటిలో ఉంటారని ఆన్నారు. తెలంగాణ మునిసిపల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ లే అవుట్‌లు, సబ్-డివిజన్ ఏర్పాటు ద్వారా అన్ని అభివృద్ధికి వర్తిస్తుందని, ప్లాట్‌లలోని భూమి, మౌలిక సదుపాయాలు ఇతర సౌకర్యాలను సక్రమంగా అందించడం మున్సిపాలిటీలలో తుది లే అవుట్‌ల ఆమోదం కోసం జిల్లా స్థాయి లేఅవుట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## లక్ష్మీపూర్ విద్యార్థులు అభినందనీయులు

**జైనాథ్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం జైనాథ్ మండలంలోని లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ఆధారంగా, పూర్తిగా అవగాహన చేసుకొని, అందులో ఆరు ప్రధాన అంశాలను వస్తువులుగా చేసుకొని రాసిన ఆరోగ్య పాఠశాల-లక్ష్మీపూర్ బడి పిల్లల కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఈ పుస్తకాన్ని కథల రూప లో రచించారు. నిబద్ధతతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని తమదిగా స్వీకరించి అమలు చేయడం పై కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదేస్ఫూర్తి, ప్రేరణ ఇతర పాఠశాలలకు ఆరోగ్య పాఠశాల భావనలను సంపూర్ణంగా అర్థం చేసుకునేలా చేసి, వాటిని నిత్య జీవితంలో నూతన ఉత్తేజంతో ఆచరించేలా చూడాలన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



### సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో కిరణ్..

### హామీల అమలుకు సమరశీల పోరాటాలను చేస్తాం

**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన సమ్మెల సందర్భంగా గత ప్రభుత్వం నాటి కాంగ్రెస్ నాయకత్వం ఇచ్చిన హామీలను మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చర్లపల్లి ఓ కన్వెన్షన్లో ఏర్పాటుచేసిన సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ప్రతినిధిగా హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు, మధ్యాహ్నం భోజన కార్మికులకు, ప్రభుత్వ ఆస్పత్రుల కార్మికులకు ఐకెపి సిబ్బందికి రూ.26వేలు కనీస వేతనం అందించాలని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో కార్మికులను ఐక్యం చేసి సమరశీల పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికోద్యోగులకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలని అన్నారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ ఇన్స్యూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వంలో కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ టైం స్కేల్ డైలీ వేజ్ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వమైనా కార్మిక ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉంటుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## టీబీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

వంద రోజుల టీబీ క్యాంపెన్ సందర్భంగా, ఆరోగ్య పాఠశాల కార్యక్రమం పురస్కరించుకొని, శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పోస్టర్‌ను ఆవిష్కరించారు. బలవంతమైన, సమతుల్యమైన అహారం ప్రతి విద్యార్థికి అందాలని టీబీ వంటి రోగాలు దరిచేరకుండా ఆరోగ్య పాఠశాలలో భాగంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్య పాఠశాలలో భాగంగా టీబీ పై అవగాహనను ఒక రోజు కేటాయించి, విద్యార్థులందరికి వ్యాధి లక్షణాలు, పరీక్షలు, మందు చికిత్స గురించి వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్, జిల్లా వైద్యాధికారి నరేందర్, డా.సుమలత, ప్రియ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ముథోల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పలు గ్రామంలో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ పరామర్శించారు. శనివారంమండలంలోని మచ్కాల్ గ్రామాన్ని కి చెందిన గోవింద్ పటేల్ తల్లి అనారోగ్యంతో మరణించారు. అదే గ్రామానికి చెందిన సాయినాథ్ పటేల్ తల్లి అనారోగ్యంతో మరణించారు. వారి ఇద్దరి కుటుంబ సభ్యులకు ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ్ రావు పటేల్ పరామర్శించారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, ఎం.ఎ లతీఫ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మైనారిటీ ఇన్చార్జి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, ఎంఎటీసీ ఆత్మ స్వరూప్,ముథోల్ మండలం అధ్యక్షులు గంగారెడ్డి, ముత్యం, గణేష్, డి.ప్రసాద్, శ్రీనివాస్, షకీల్, ఖలీద్ పటేల్,అనీష్,చక్రధర్ పటేల్, వహీద్, దిగంబర్, అమీర్ ఖాన్, అమృత్ పటేల్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**గుడిహత్నూర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**



మండలంలోని టాకిగూడ గ్రామానికి చెందిన వాగ్మోడే రాజేందర్ (53)అనే రైతు ఆర్థిక ఇబ్బందులతో పురు గుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డు. ఎస్సై మ హేందర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకా రం వాగ్మోడే రాజేందర్ తనకు ఉన్నా మూడున్నర ఎక రాల చేనులో పత్తి పంట సాగు చేశాడు. వ్యవసాయం కోసం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నుంచి రూ. 2లక్షల 85వేలు క్రాఫ్ లోన్ తీసుకున్నాడు. అయితే పత్తి పం టలో ఆశించినంత దిగుబడి రాక రుణం ఎలా తీర్చడం అనే విషయమై మనస్తాపంతో గురువారం సాయంత్రం చేనులో పురుగు మందు తాగి ఇంటి వచ్చి వాంతులు చేసాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు.. వెంటనే ఓ ప్రైవేట్ వాహనంలో రిమ్స్ కు తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చికిత్స పొందుతు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

అదనపు కలెక్టర్ డేవిడ్
ధాన్యం కొనుగోలు
కేంద్రం పరిశీలన

**బెజ్జూర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉం డాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేశారు. ఆసుపత్రిలో మందుల స్టాక్, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైనవైద్యం అందించాలని సూచించారు. వైద్యులు ప్రతిరోజు విధులకు హాజరవుతున్నారా అని సిబ్బంది అడిగితెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాలు ఏర్పాటుచేయగా ఇప్పటివరకు 6700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు ఆయన తెలిపారు. బెజ్జూరు కొనుగోలు కేంద్రంలో మందకొడిగా నడుస్తోందని రెండు మూడురోజుల్లో కొనుగోళ్ల పూర్తిచేసి ధాన్యాన్ని పం పించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహ సీల్దార్ భూమేశ్వర్, డీటీ భీమ్లానాయక్, ఆర్ఐ అచ్యుతరావు, సంతోష్, ఏపీఎం మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. చింతల మానేపల్లి మండలకేంద్రంతో పాటు రవీంద్రనగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డేవిడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్‌లో వెంటనే నమోదు చేయాలని, వర్షంలో ధాన్యం తడవకుండా చూడాలని సూచించారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆరా తీశారు. ఆయన వెంట ఆర్ఐ విజయ్‌కుమార్, బీసీ ఏవో రబ్బానీ ఉన్నారు.



## చేపల పెంపకంతో ఆదాయాన్ని పొందాలి



**వాంకిడి, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

చేపల పెంపకందారులు అధిక ఆదా యాన్ని పొందాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం మండలంలోని సరండి గ్రామంలో రైతులు ఏర్పాటు చేసిన చేపల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఏడు గురు గిరిజనరైతులు సుమారు 15ఎకరాల్లో నిర్మించుకున్న చేపల చెరువును పరిశీలించారు. చేపల పెంపకంలో అధిక ఆదాయం దిశగా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. చేపల పెంపకం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. చేపల పెంపకం పై రైతులకు అధికారులు సలహాలు సూచనలు చేస్తూ, అధిక ఆదాయాలు వచ్చే చేపల రకాలను తెలపాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యశాఖఅధికారి సాంబశివరావు, తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీ డీవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై కళాబృందంతో అవగాహన



**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మరియు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలోని పులికుంట గ్రామం లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్.ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయి నట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారాలు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్ మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్,రజిత, సంఘవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి




**మంచిర్యాల, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తున్న తమ పార్టీకి చెందిన నాయకులపై దాడులకు పాల్ప డిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్ డిమాండ్ చేశారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో శని వారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18న తమ నాయకుడు నయీమ్ పాషాపై కొందరు దాడికి పాల్పడ్డా రన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై నామమాత్రపు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై సీపీకి ఫిర్యా దు చేయనున్నట్లు సుధాకర్ తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ కోర్ కమిటీ సభ్యులు రాము గౌడ్, మజీద్, జిల్లా అధ్యక్షుడు నల్ల నాగేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్‌పాషా, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు విజయ్ మల్లంగి, నాయకులు జునైద్, వికాస్, మేకల శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

## వాహనదారులు పత్రాలు కలిగి ఉండాలి



**శ్రీరాంపూర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సీఐ వేణుచందర్ అన్నారు. శ్రీరాంపూర్‌లోని అరుణక్కనగర్ పోలీసు కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 5 కార్లను సీజ్ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ, నియమ, నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏరియాలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శ్రీరాంపూర్, జైపూర్, భీమారం ఎస్ఐలు సంతోష్, శ్వేత, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడుకున్నది

- విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలి
- కలెక్టర్ వెంకటేష్‌దోత్రే



**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

నూతనంగా ఎంపికైన గ్రూప్-4 అభ్యర్థులు తమ విధుల పట్ల నిబద్ధతో వ్యవహరించాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లాలో రెవెన్యూ విభాగంలో ఎంపికైన 36మంది గ్రూప్-4 అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడుకున్నదని నిబద్ధతగా వ్యవహరించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి..

పెండింగ్ వేత నాలు చెల్లించాలని శనివారం కలె క్టర్ వెంకటేష్ దోత్రేకు సీఐటీయూ నాయకులతో కలిసి 104 ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమస్యపై రాష్ట్ర ప్రభుత్వానికి అనేక సార్లు వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో 104 ఉద్యోగులు ప్రశాంత్, మల్లేష్, తిరుపతి, అనిల్‌కుమార్, రవి పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర కృషి

**జిల్లాలో ఈ ఏడాది 1207కేసులు నమోదు**

**వార్షిక నివేదిక విడుదల చేసిన ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు**

**గత ఏడాదితో పోల్చితే నేరాలు తగ్గాయన్న ఎస్పీ**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషిచేస్తున్నట్లు ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాపోలీసు వార్షిక నివేదిక 2024ను విడుదలచేశారు. ఈసందర్భంగా మాట్లాడు తూ జిల్లా పరిధిలో ఈఏడాది 1207కేసులు నమోద య్యాయన్నారు. 2023లో జిల్లా పరిధిలో 1063కేసులు నమోదుకాగా ఈఏడాది 144కేసులు పెరిగాయన్నారు. ఈఏడాది జిల్లాలో 12హత్యకేసులు, 82ఆస్తి సంబంధిత నేరాలు, మూడు నేర పూరిత హత్యలు, నాలుగు దొమ్మి కేసులు, 14కిడ్నాప్ కేసులు, 24రేప్‌కేసులు, 34ఎస్సీ, ఎస్టీ కేసులు, 27పోక్సో కేసులు, 39గంజాయి కేసులు, 21సైబర్‌నేరాల కేసులు, 188మహిళలపై అఘాయిత్యా లకు సంబంధించిన కేసులు నమోద య్యాయన్నారు. గతేడాది 22హత్యకేసులు, 109ఆస్తి సంబంధిత కేసులు, ఐదు నేరపూరిత హత్యలు, ఐదు దొమ్మికేసులు, 24 కిడ్నాప్ కేసులు, 27రేప్‌కేసులు, 24ఎస్సీ,ఎస్టీ కేసులు, 20పోక్సో కేసులు, 17గంజాయికేసులు, 26సైబర్ నేరాల కేసులు,177మహిళలపై అఘాయిత్యాలకు సంబంధిం చిన కేసులు నమోదయ్యా యన్నారు. గత సంవత్సరం తో పోల్చగా హత్యకేసులు 45.4శాతం, ఆస్తి సంబంధిత నేరాలు 24.7శాతం, నేరపూరిత హత్యలు 40శాతం తగ్గాయన్నారు. దొమ్మికేసులు 20శాతం, కిడ్నాప్ కేసులు 20శాతం, రేప్ కేసులు 11.1 శాతం,సైబర్‌నేరాలు 32శాతం తగ్గాయన్నారు. ఎస్సీ,ఎస్టీ నేరాలు 41.6శాతం, పోక్సో కేసులు 35శాతం, మహిళలపై అఘాయిత్యాలు 6.2శాతం, గంజాయికేసులు 129.4శాతం పెరిగాయ న్నారు. జిల్లాలో ఈ ఏడాది 133 రోడ్డు ప్రమాదాల్లో 60 మంది మృతిచెందగా 91మంది గాయపడ్డారన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 1.6శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. ఎస్సీ, ఎస్టీకేసులలో 34 కేసులు నమోదు కాగా బాధితులకు పరిహారం కోసం ఫైళ్లను కలెక్టర్‌కు పంపించామన్నారు. ఈఏడాది 82 ఆస్తి సంబంధిత నేరాల్లో రూ. 62.08 లక్షలు విలువగల నగదు, ఆభరణా లు ఇతర వస్తువులు దొంగతనం కాగా 37కేసులనుగుర్తించి రూ.15.33 లక్షలను రికవరీ చేశామన్నారు. జిల్లాలో గతేడాదితో పోలిస్తే సైబర్ నేరాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది అన్నికేసులుకలిపి 48మందికి శిక్షలు పడ్డాయన్నారు. ఈ ఏడాది లోక్ అదాలత్‌ల‌ద్వారా 2378 కేసులను రాజీకుదిర్చామన్నా రు. పీడీఎస్ అక్రమరవాణాపై 100కేసులు నమోదు చేసి 170మందిని అరెస్టుచేసి 1221.8క్వింటాళ్ల బియ్యాన్నిసీజ్ చేశామన్నారు. గేమింగ్ యాక్టు, జూదం కింద 151 కేసుల్లో 605 మందిపై కేసులు నమోదుచేసి రూ.4.83లక్షలను సీజ్ చేశామన్నారు. జిల్లాలో 39 గంజాయి కేసులను నమోదుచేసి 65మందిని అరెస్టు చేసి 298.855కిలోల, 121 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. 45పశువుల అక్రమ రవాణా కేసులు నమోదుచేసి 130మంది నిందితులను అరెస్టు చేసి 628పశువులను రక్షించామన్నారు. జిల్లాలో 129 మంది బాలకార్మికులను పనులనుంచి విముక్తి చేశామ న్నారు. 1290డ్రంకన్ డ్రైవ్ కేసులలో 63,628 ఈచాలన్ల ద్వారా రూ.1.13కోట్ల జరిమానాలు విధించామన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీప్రభాకర్‌రావు,డీఎస్పీలు కరుణా కర్, రామానుజం, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

---

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదర్థాలను తీసుకున్న విక్రయించిన చట్ట రీత్య కఠిన చర్యలు తప్పవు**

**- జంగ్ సైరన్ వాల్ పోస్టర్లను ఎస్సై రాజవర్ధన్**



**పొన్కల్ (జన్నారం), డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

యువత,విద్యార్థుల మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి దగ్గరగా ఉండాలని జన్నారం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజవర్ధన్ అన్నారు. శనివారం "నవ తరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రూపొందించిన జంగ్ సైరన్ వాల్ పోస్టర్లను ఎస్సై రాజవర్ధన్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. కొంత మంది యువత, విద్యార్థులు కిక్కు కోసమో, థ్రిల్ కోసమో దమ్ము కొట్టడం, మందు కొట్టడంలాంటివి ప్రారంభించి క్రమంగా అవి ఒదులుకోలేని వ్యసనాలుగా వారికి మారుతున్నాయన్నారు. కొందరు ఆకతాయిలు చేసే అలవాట్ల వల్ల యువత తమ భవిష్యత్ ని నాశనం చేసు కుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కి అలవాటైన యువత సమాజానికి దూరం అయ్యే ప్రమాదం ఉందని, తమ సన్నిహితులు తమ వద్దకు రావాలన్న కూడా జంకే పరి స్థితులు ఏర్పడతాయన్నారు. యువత డ్రగ్స్ కి దూరంగా ఉండి సమాజానికి దగ్గరగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ కి దూరంగా ఉందాం, సమాజంతో దగ్గరగా ఉందాం అనే స్లోగన్ తో నవతరంం స్టూడెంట్ విద్యార్థి సంఘం జంగ్ సైరన్ అనే కార్యక్రమం తీసుకోవడం చాలా సంతోషం అన్నారు. యువత, వారి తల్లిదండ్రులు కూడా డ్రగ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరదా కోసం చేసుకునే చిన్న చిన్న అలావట్లే రేపటి రోజున మీ కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టేయొచ్చని,నీకు భవిష్యత్ లేకుండా చెయ్యొచ్చు, నీ కుటుంబంతో నువ్వు సమయాన్ని గడపకుండా చేయొచ్చు అని, అదే విధంగా డ్రగ్స్ తీసుకున్న వాటిని సరఫరా చేసిన మరియు వాటిని ప్రోత్సహించిన కూడా కఠిన శిక్షలు ఉంటాయన్నారు. అందరూ కూడా అప్రమత్తంగా ఉండి, మీకు మీ చుట్టూ ప్రక్కల డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి అనుమానం ఉన్న కూడా పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు ఈశ్వర్, హత్తిరామ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

---

## సమస్య పరిష్కారంలో సర్కార్ విఫలం



**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఉట్నూర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ ఐటీడీఏ ఎదుట గత 13 రోజుల నుంచి కొనసాగుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్‌ల సమ్మెకి శనివారం సంఘీభావం తెలిపిన ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటని నిలబెట్ట కోకపోవడం సిగ్గు చేటు అన్నారు. సమస్యల పరిష్కారంలో సర్కార్ విఫలం అయిందని మండిపడ్డారు. ఆరు నెలల వరకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలకు ఎలా పోషించాలని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించిన వారి డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. సమ్మెలో బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్, జిల్లా నాయకులు, బానోత్ జగన్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండరి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు,మండల నాయకులు, సీఆర్టీలు ఉన్నారు.

---

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**మంచిర్యాల, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని డీసీపీ భాస్కర్ హెచ్చరించారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలువురు రౌడీషీటర్స్‌కు కౌన్సెలింగ్ నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీల తోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. ఏసీపీ ప్రకాష్, టౌన్ సీఐ ప్రమోదరావు, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ నరేష్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.



---

## జాతీయ రహదారిపై పంచాయతీ కార్మికుల ధర్నా

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం రెబ్బెన జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, పాత కేటగిరీ పద్దతి అమలు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రతతో పాటు 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్, పెండింగ్ ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



---

## సదరం షెడ్యూల్ ఖరారు

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సంబంధించి వైకల్య ధ్రువీకరణ కోసం జనవరి నెలకు సంబంధించి సదరం క్యాంపుల తేదీలను డీఆర్డీవో విజయలక్ష్మి ప్రకటించారు. జనవరి 7, 23, 28న ఆర్థో, సీవీఏ, 3న వినికిడిలోపం, 9న మానసిక వైకల్యం, 16న నేత్ర సంబంధ వైకల్యం పరీక్షలు ఉంటాయని వివరించారు. అర్హులైన వారు తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యునితో ఓపీ స్లిప్ ద్వారా దివ్యాంగ కేటగిరీ నిర్ధారించుకునిని దాని ప్రకారం మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ అయినవారు మాత్రమే సదరం శిబిరానికి ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రావాలని వివరించారు.

---

## ఆదిలాబాద్ నూతన డీఆర్డీవోగా రాథోడ్ రవీందర్


**బాధ్యతలు స్వీకరణ - పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు**

**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ జిల్లా నూతన పీడీ డీఆర్డీవోగా రాథోడ్ రవీందర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు పనిచేసిన సాయన్న నిజామాబాద్ జిల్లా డిప్యూటీ సీవోగా బదిలీ అయ్యారు. గత పది నెలలు గా పీడీ డిఆర్డిఓగా విధులు నిర్వహించిన సాయన్న బదిలీపై వెళ్తుండగా, ఆయన స్థానంలో ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఆదిలాబాద్ పీడీ డిఆర్డిఓగా బదిలీపై వచ్చిన రాథోడ్ రవీందర్ ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కార్యాలయ డిఆర్డీఏ ఏపీడీ, డిపిఎంలు ఏపిఎంలు కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పత్తి ఎగుమతులపై కలెక్టర్ సమీక్ష






**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన శనివారం జిల్లా స్థాయి మొదటి ఎక్స్ పోర్ట్ కమిటి సమావేశం నిర్వహించారు. నిర్వహించి పత్తి ఎగుమతులపై సమావేశంలో చర్చించారు. ఈ కమిటిలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ నాబార్డ్, సీసీఐ, మార్కుఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు ఉంటారని అన్నారు. జిల్లా స్థాయి ఎగుమతి ప్రమోషన్ కమిటీ ఎజెండా అంశాలు వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో జిల్లాలో ఆర్థిక వృద్ధికి ఆజ్యం పోసే ఉపాధి, గ్రామీణ వ్యవస్థాపకతను సృష్టించగల సంభావ్య ఉత్పత్తులను గుర్తించడానికి ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. పై లక్ష్యాలకు అనుగుణంగా, ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌తో జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లాలో వృద్ధికి స్వాభావిక సంభావ్యత ఉన్న ప్రధాన ఉత్పత్తుల గుర్తింపు, ప్రస్తుతం ఎగుమతి అవుతున్న ఉత్పత్తులను గుర్తించడం క్లిష్టమైన ఖాళీలు / అడ్డంకులను సరిగ్గా గుర్తించడం ద్వారా జిల్లా నుండి ఎగుమతులను పెంచడానికి అవసరమైన ఏవైనా అదనపు చర్యలు, జిల్లా నుండి ఎగుమతి సామర్థ్యాన్ని కలిగి ఉన్న ఉత్పత్తుల గుర్తింపు, కానీ ఇప్పటివరకు ఎగుమతుల కోసం అన్వేషించబడలేదు. అటువంటి ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు, జిల్లాలో అటువంటి ఉత్పత్తుల యొక్క బేస్ లైన్ డేటాను రూపొందించడం, ఉత్పత్తి నాణ్యత, నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరచడానికి ఉత్పత్తిదారులను ప్రోత్సహించడం, ఉత్పత్తులను కళాత్మకంగా మార్చడానికి ప్రోత్సహించడం (వినూత్న ప్యాకింగ్ ఉత్పత్తుల బ్రాండింగ్‌ను స్వీకరించడం) జిల్లా ఎగుమతి వ్యూహాన్ని సిద్ధం చేయడం కార్యాచరణ ప్రణాళికను ఆమోదించడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లు యజమానులు, కాటన్ ఎక్స్పోర్టర్స్, విక్రాంత్ కుమార్, ఖేతన్, భజరంగ్ లాల్ అగర్వాల్, ప్రకీత్ అగర్వాల్, వి.దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల
# సమస్యలు పరిష్కరించాలి

**మంచిర్యాల, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రధాన రహదారి నుంచి కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ధర్నా అనం తరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌కు అందజేశారు.గ్రామ పంచాయతీ యూనియన్ (సీఐటీ యు) జిల్లా గౌరవ అధ్యక్షుడు దుంపల రంజిత్‌కుమార్ మాట్లా డుతూ జీవో నంబరు 51ని సవరించి పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కార్మికులపై పని భారం మోపడం, ప్రతీ నెల వేతనాలు చెల్లించాలన్నారు. నాయకులుఅంబటి లక్ష్మన్, రామిళ్ళ రాయలింగు, జిల్లా కన్వీనర్ చిన్నయ్య, కోకన్వీనర్ సాగర్, నాయకులు రాజలింగు, రాజన్న, సుధాకర్, బానయ్య, బాపు, రవి, దుర్గ, అమ్మాయి. లక్ష్మి, యశోద పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి





**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

**నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్**

డంపింగ్ యార్డు నిర్వహణలో సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి నిర్మల్ లోని సమీపంలో డంపింగ్ యార్డ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజూ తడి, పొడి చెత్తలను వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని సూచించారు. సెగ్రిగేషన్ ప్రదేశంలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, పేపర్, తుక్కు, గాజు సీసా, అట్ట పెట్టెలను వేరువేరుగా విభజించి పునరు వినియోగానికి వీలున్న చెత్తను వేరు చేసి ఉంచాలన్నారు. డంపింగ్ యార్డ్ ఆవరణలో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ వారికి సూచించారు. రోజు వారీగా డంపింగ్ యార్డ్‌కు వస్తున్న చెత్త, నిర్వహణ, సెగ్రిగేషన్, తదితర వివరాలను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ అధికారి బాలిక్ అహ్మద్, నిర్మల్ గ్రామీణ తహసి ల్దార్ సంతోష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య వ్యవస్థను
# మరింత మెరుగుపర్చలి
### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు




**కాగజ్‌నగర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా భవనంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ సమావేశాలకు విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో వైద్య వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందిందని, అదే విధంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, మారుమూల ప్రాంతాల్లో వైద్యం అందక ఎంతో మంది గిరిజనులు చనిపోతున్నారని, ప్రభుత్వ ప్రాధమ్యాల్లో వైద్యానికి తగిన చోటు కల్పించాలని తెలిపారు. ఐఎంఎ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన డా.దిలీప్ భానుశాలి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ శ్రీ కేతన్ దేశాయి, పూర్వ ఐఎంఎ అధ్యక్షులు డా. ఆర్.వి.అశోకన్, తెలంగాణ రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా. ద్వారకనాథ్ రెడ్డి, డా.కాళి ప్రసాద్ రావు, డా.శ్రావణ్ కుమార్ రెడ్డి, డా.సునీత రావుజి, డా.కిషన్, డా.అశోక్, డా.రవీందర్ రెడ్డి, డా.నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల సంస్కృతిని కాపాడుకుందాం




**పొన్నల్ (జన్నారం), డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

పల్లెల సంస్కృతిని కాపాడుకుందాం అని, ప్రముఖ గేయ రచయిత ప్రజా గాయకుడు వరంగల్ శ్రీనివాస్ అలియాస్ బొడ్డు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పిఆర్టియు భవన్లో ఆదర్శ కళా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేళ్ల నా ఊరు గేయ కావ్యం అయినా ఓయమ్మ నా పల్లె సీమ, కు గాయని గాయకుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పల్లె సంస్కృతులు అంతరించిపోతున్న తరుణంలో, 243 చరణాలతో నూరేళ్ల నా ఊరు, ఓయమ్మ నా పల్లె సీమ అనే గేయ కావ్యాన్ని రచించడం జరిగింది అన్నారు. అంతరించిపోతున్న పల్లె సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో సాంకేతిక రంగం వృద్ధి చెందుతున్న గ్రామంలో అనాదిగా వస్తున్నటువంటి కనుమరుగ అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. మానవ విలువలు బంధు ప్రీతి, దెబ్బతింటున్నాయన్నారు. ఈ అంశాలను అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఆ గేయాన్ని రచించడం జరిగిందన్నారు. ఈ చరణాలపై పాటలు పాడటానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గాయని గాయకులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలో గాయని గాయకులు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో, దుందాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, సంగీత దర్శకుడు మల్లిక్ తేజ, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పోనకాల్ తాజా మాజీ సర్పంచ్ జాక్కు భూమేష్, ఆర్టిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్, గాయకులు జూపక శీను, ఉప్పులేటి నరేష్, జనార్ధన్, లింగంపల్లి రాజలింగు, ముల్లల్ల మురళి, లవుడియా రమేష్ బీర్పురి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.. పిఆర్టియు మండల అధ్యక్షుడు కట్ట రాజ మౌళి, జక్కు భూమేష్‌లు గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు.




## గత యూనియన్ల ఆలసత్వంతోనే సమస్యలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**
గతంలో గుర్తింపు కార్మిక సంఘంగా పనిచేసిన యూనియన్ల అలసత్వంతోనే కార్మికుల అనేక సమస్యలు పెండింగ్లో శ్రీ ఉన్నాయని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్క సమ్మయ్య అన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని వివిధ డిపార్టుమెంట్లలో శనివారం ఏఐటీయూసీ గేట్ మీటింగ్లు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడారు. సింగరేణి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో యాజమాన్యంతో చర్చించిన అంశాలను కార్మికులకు వివరించారు. సొంత ఇల్లు పథకం అమలు, 200 గజాల ఇంటి స్థలం, పెర్క్స్ ఐటీ యాజమాన్యం చెల్లించేలా చూస్తామని, కొత్త ఇన్సెంటివ్ విధానాన్ని ప్రవేశపెడతామని, గైర్హాజరు శాతం తగ్గించేందుకు ప్రతి మూడు నెలలకోసారి మాస్టర్ల ప్రతిపాదికన ప్రోత్సాహక బహుమతి ఇచ్చేవిధంగా యాజమాన్యంతో మాట్లాడామని అన్నారు. జూనియర్ అసిస్టెంట్స్ ప్రమోషన్ పాలసీలో మార్పులు, దిలీ వర్కర్స్ విధానాన్ని ఎత్తివేసి జనరల్ మజ్దూర్ అపాయింట్మెంట్ అయ్యే విధంగా చూస్తామన్నారు. డిస్మిస్ కార్మికులను వం సెటిల్మెంట్ తీసుకునేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. సమావేశంలో గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిళి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు శేషు, జగ్గయ్య, రాజేష్, కిరణ్ బాబు, ఆనంద్, దివాకర్, ఫిట్ కార్యదర్శులు శ్రీనివాస్, రామయ్య, అశోక్, నాయకులు ఓదెలు, శ్రీనివాస్, అంజయ్య, రాంకిషన్, గోపాల్, సురేష్కిరి పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని సీపీఐ నాయకులు శనివా రం కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీసీఐ కేంద్రాలకు పత్తి విక్రయించేందుకు వెళ్లిన రైతులను అధికారులు తేమ శాతం ఎక్కువగా ఉన్నట్లు చెబుతూ కొనుగోలుకు నిరాకరిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులు పక్కనున్న దళారులకు క్వింటాలు రూ.6,600కే విక్రయిస్తున్నారని తెలిపారు. తిరిగి ఇదే పత్తిని దళారులు జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐకి రూ.7,521కు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారులు, అధికారులు కలిసి రైతులను దగా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వారిపై చ ర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్ను కలిసినవారిలో నాయకులు శన రాజన్న, దుర్గం దినకర్, శ్రీనివాస్, ఆనంద్, కార్తిక్ ఉన్నారు.

వర్చువల్ విధానంలో విద్యార్థులకు ఉన్నత స్థాయి బోధన అందించనున్నట్లు ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా తెలిపారు. మండలంలోని హట్టి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్వశోధన్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్చువల్ తరగతులను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు తరగతులు నిర్వహించడంలో స్వశోధన్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. డీడీ రమాదేవి, జీసీడీవో శకుంతల, హెచ్ఎం పంచపూల, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కరుణాకర్ రెడ్డి తదితరులున్నారు.



# నిర్మల్ జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకలం

**10 మంది విద్యార్థినులకు అస్వస్థత - అనంతపేట కేజీబీవీలో సంఘటన - ఉడకని అన్న తినడమే కారణం**

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటన మరోసారి కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా కేంద్రంలోని అనంతపేట్లో ఉన్న కేజీబీవీ విద్యార్థినుకు హాస్టల్ నిర్వాహులు ఉడికీ ఉడకని బియ్యంతో అన్నం పెట్టడంతో అది తిని తీవ్ర అస్వస్థతకు గురైనట్లుగా తెలుస్తోంది. మొ త్తం 10 మంది విద్యార్థినులు వాంతులు, కడుపు నొప్పితో బాధ పడుతున్నట్లుగా సమాచారం. విషయం తెలుసుకున్న ఎంఈవో వెంకటేశ్వర్లు విద్యార్థినులను చికిత్స నిమిత్తం హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో ఐదుగురి పరిస్థితి మెరుగుపడ టంతో తిరిగి పాఠశాలకు పంపించారు. మరో ఐదుగురు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనలో ఎంఈవోను వివరణ కోరగా భోజనం తయారు చేసే నిర్వాహకులు కొత్తగా విధుల్లో చేరారని, అన్నం వండటంలో సరైన అవగాహన లేక కొంత మేర ఉడకపోవడం, ఆ ఆహారాన్ని తినడం వల్లే వాంతులు చేసుకున్నారని పేర్కొన్నారు.

### కేజీబీవీ ఫుడ్ పాయిజన్ కాదు..

**అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు..**


**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..**



నిర్మల్ కేజీబీవీ విద్యార్థినుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ కేజీబీవీ విద్యార్థులు అనారోగ్యంపై అధికారులతో విచారణ జరపగా, వారి నివేదిక ప్రకారం సదరు విద్యార్థులు గ్యాస్ట్రిక్ సమస్యతో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరారని కలెక్టర్ తెలిపారు. దీనికి ఎటువంటి ఫుడ్ పాయిజన్ కారణం కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిందన్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిందని అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

**ముథోల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యల తక్షణమే పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత, జీవిత భీమా కల్పించి గౌరవించాలని ముథోల్ తాజా మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మె లో భాగంగా ముథోల్ లో పంచాయతీ కార్మికుల ధర్నా లో పాల్గొని వారి సమస్యల పరిష్కారానికై మద్దతుని ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక చట్టాల ప్రకారం కనీసం 18,000 జీతం ప్రతినెలా ఇవ్వాలని, కార్మికులకు ఈఏస్ఐ ఇన్సూరెన్సు , పీఏఫ్ భద్రత కల్పించాలి. ఆరోగ్య భీమా , జీవిత భీమా ప్రభుత్వం తరపున అందజేయాలని అన్నారు. పేర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి , ప్రతినెలా ఒకటో తారీఖున వేతనము గ్రామ పంచాయతీకి సంబంధం లేకుండా డైరెక్ట్ కార్మికుల బ్యాంకు ఖాతాలో ఇవ్వాలని, డ్యూటీ లో ఉండగా చనిపోయిన కార్మి కుల కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు. పక్కా ఇళ్ళు లేని కార్మికులకు ఇళ్ల కట్టించిఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల అధ్యక్షులు వాగ్మారే ఆకాష్, కార్మికులు శంకర్, శ్రీకాంత్, ఆకాష్ రవి, సాయినాథ్, మహా రతన్, కేర్భ, జల్బ, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్లో వివాహితపై లైంగికదాడి

**భర్తతో గొడవపడి బయటకు వచ్చిన మహిళ**
**లాడ్జికి తీసుకెళ్లి ఓ వ్యక్తి అఘాయిత్యం - బాధితురాలికి ఎస్పీ జానకీ షర్మిల పరామర్శ**

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో వివాహితపై లైంగిక దాడి జరిగింది. రాత్రి సమయంలో భర్తతో గొడవపడి బయటకు వచ్చిన ఆమె నిస్సహాయతను ఆసరాగా చేసుకుని ఓ వ్యక్తి లాడ్జికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం... జిల్లా కేంద్రానికి చెందిన మహిళ భర్తతో గొడవపడి శుక్రవారం రాత్రి 11గంటల ప్రాంతంలో బస్టాండుకు వచ్చింది. అక్కడ యోగేష్ అనే వ్యక్తి ఆమెకు పరిచయం అయ్యాడు. డబ్బులు అవసరం ఉన్నాయని ఆమె అడుగగా.. యోగేష్ తనకు పరిచయం ఉన్న కళ్యాణ్ అనే వ్యక్తికి ఫోన్ చేసి రప్పించాడు. బస్టాండ్కు వచ్చిన కళ్యాణ్ ఆమెను పట్టణంలోని ఓ లాడ్జికి తీసుకెళ్లాడు. లొంగ దీసుకోవాలని ప్రయత్నించగా ఆమె నిరాకరించింది. దీంతో ఆమెపై బలవంతంగా లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం బస్టాండ్కు వచ్చిన మహిళ ఓ ఆటోలో స్పృహ కోల్పోయి పడిపోయింది. ఆటోడ్రైవర్ అక్కడే ఉన్న బ్లూకోల్ట్స్ సిబ్బందికి సమాచారం అందించాడు. వెంటనే ఆ మహిళను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ జానకీ షర్మిల శనివారం ఆమెను ఆస్పత్రిలో పరామర్శించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలోని ఘటన స్థలాన్ని క్లూస్ టీం సిబ్బందితో కలిసి పరిశీలించి వివరాలు సేకరించారు. రాత్రి సమయంలో డ్యూటీ చేసే పోలీసులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.



### ఘటనపై మంత్రి సీతక్క ఆరా...

జిల్లా కేంద్రంలో వివాహితపై జరిగిన అత్యాచార ఘటన గురించి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క శనివారం రాత్రి ఆరా తీశారు. ఎస్పీ జానకీ షర్మిలతో ఫోన్ మాట్లాడారు. అత్యాచారానికి పాల్పడినవారు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని ఆదేశించారు.

# విహారయాత్రలో విషాదం

**- కర్ణాటకలోని మైసూరు వద్ద కారుబోల్తా**
**- ప్రమాదంలో ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు**
**- మృతుల్లో మంచిర్యాల యువకుడు**

**మంచిర్యాల, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**
సెలబ్రేషన్స్ కోసం కర్ణాటక వెళ్లిన నలుగురు సాఫ్ట్వేర్ ఉద్యోగుల విహా రయాత్ర విషాదంగా మారింది. సంతోషంగా గడపాలనుకున్న వారి ఆశ మార్గమధ్యలోనే ఆవిరైంది. శనివారం తెల్లవారుజాము మైసూరు సమీపంలో వీరి కారు బోల్తాపడిందని సమాచారం. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మృతుల్లో మంచిర్యాల వాసి యువకుడు ఉన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లాకేంద్రంలో ని దొరగారిపల్లెకు చెందిన బల్జపల్లి శంకరమ్మ-వెంక న్న కుమారుడు సందీప్ హైదరాబాద్లోని ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. సందీప్ తన మరో ముగ్గురు స్నేహితులతో కలిసి శుక్రవారం కారులో కర్ణాటకకు బయల్దేరారు. శనివారం వేకువజామున మైసూరు సమీపంలోకి చేరుకోగా కారు అదుపు తప్పి బోల్తా పడినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో సందీప్ మృతి వార్త విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మైసూరు బయల్దేరి వెళ్లారు. సందీప్ మృతితో దొరగారిపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం సాయంత్రం సందీప్ మృతదేహం మంచిర్యాలకు చేరుకునే అవకాశం ఉంది.



- ఆగని సమ్మె... సాగని చదువు
- 19వ రోజుకు చేరిన ఉద్యోగుల సమ్మె
- సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరుబాటతో స్తంభించిన విద్యావ్యవస్థ
- కేజీబీవీలో నిలిచిన బోధన
- మూతపడిన ఎమ్మార్సీ కార్యాలయాలు
- ఇప్పటికే టెన్త్ పరీక్ష షెడ్యూల్ విడుదల
- సిలబస్ పూర్తికాక ఒత్తిడిలో విద్యార్థినులు
- ప్రభుత్వం పట్టించుకోవాలని విజ్ఞప్తి
- మరోమారు విద్యకు దూరమవుతున్న డ్రాప్ అవుట్ పిల్లలు
- అయోమయంలో విద్యార్థులు

# టీచర్ల సమ్మె బాట..
# విద్యార్థుల ఇంటిబాట





(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

డిమాండ్లు నెరవేర్చాలని సమగ్ర శిక్ష. ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. 19 రోజులుగా బోధన సిబ్బంది పాఠశాలలకు రావడం లేదు. దీంతో విద్యాబోధన చేసేవారు లేక పాఠాలు నష్టపోతున్నారు. భోజనంపై పర్యవేక్షణ కరువవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. బోధన ఆగిపోవడం, భోజనం నాసిరకంగా మారడంతో విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. సారంగాపూర్ మండలం జామ్, దిలావర్పూర్ గ్రామంలోని కేజీబీవీల విద్యార్థులు శనివారం ఇంటిబాట పట్టారు. చదువులు సాగడం లేదని, భోజనం సరిగా ఉండడం లేదని, పురుగుల అన్నం పెడుతున్నారని పిల్లలు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు పాఠశాలల వద్దకు చేరుకున్నారు. ఎంఈవోలు మధుసూదన్, శంకర్ మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉపాధ్యాయులను సర్దుబాటు చేశామని, వంట మనుషులను సైతం ఏర్పాటు చేసి భోజనం తయారు చేయిస్తున్నామని పేర్కొన్నారు. అయితే భోజనం రుచిగా ఉండడం లేదని ఎంఈవోలతో వాగ్వాదానికి దిగారు. తమ పిల్లలకు ఏమైనా జరిగితే బాధ్యత తీసుకుంటారా అని నిలదీశారు. దిలావర్పూర్ తహసీల్దార్ స్వాతి చేరుకుని విద్యార్థినులతో మాట్లాడారు. ఎస్సై సందీప్ పరిస్థితిపై ఆరా తీశారు. అన్నంలో పురుగులు వచ్చాయనీ, ఒక బొద్దింక కూడా వచ్చిందంటూ విద్యార్థినులు తెలిపారు. దీంతో చేసేది లేక ఎంఈవో మధుసూదన్ పిల్లలను తీసుకెళ్లేందుకు ముందుకు వచ్చినవారితో సెలవు చీటీలు రాయించుకుని వారికి పిల్లలను అప్పగించారు. ఈవిషయమై ఎంఈవోను వివరణ కోరగా తీసుకెళ్లడానికి సుముఖంగా ఉన్న తల్లిదండ్రులతో పిల్లలను పంపించామన్నారు. కేజీబీవీ విద్యార్థులు ఆందోళన చెందొద్దని కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని నిర్మల్ జిల్లా డీఈవో రామారావు అన్నారు. జామ్ గ్రామంలోని కేజీబీవీని శనివారం రాత్రి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ సమ్మెకారణంగా ఎదుర్కొన్న సమస్యలను గురించి ఆరాతీశారు. అనంతరం బయటకు వచ్చిన డీఈవో మీడియాతో మాట్లాడారు. సమ్మెలో ఉన్న నాన్టీచింగ్ స్టాఫ్ కుక్, అసిస్టెంట్ కుక్, డేఅండ్ నైట్ వాచ్ మెన్లు, ఏఎన్ఎం సహా ఇతర సిబ్బంది మొత్తం 10 మంది విధులకు హాజరైనట్లు వెల్లడించారు. త్వరలోనే టీచింగ్ స్టాఫ్ కూడా సమ్మె విరమించి విధుల్లోకి చేరే అవకాశం ఉందని తెలిపారు. మరో వైపు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తోంది. ఉద్యోగభద్రతే లక్ష్యంగా తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని ఉద్యోగులంతా సమ్మెబాట పట్టారు. ఈనెల 6నుంచి మూడురోజుల పాటు రిలేదీక్షలు చేపట్టి ఆ తర్వాత 10వ తేదీ నుంచి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2344మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటుండడంతో కస్తూర్బా గాంధీ బాలికల చదువులపై ప్రభావం పడుతోంది. బడుల్లో పర్యవేక్షణ గాడితప్పింది. దీంతో విద్యార్థులు అయోమయంలో పడ్డారు. సమగ్రశిక్ష విభాగంలో కస్తూర్బా విద్యాలయాల బోధన సిబ్బందితోపాటు డీఈవో, ఎమ్మార్సీ కేంద్రాలలో పనిచేసే ఏపీవో, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్‌లు, సీసీవోలు, అటెండర్లు, మెసెంజర్లు, క్షేత్రస్థాయిలో క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లు, ఐఈఆర్పీలు ఇలా వివిధ విభాగాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న 2,344 మంది ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. గత ప్రభుత్వ హయాంలో 25రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టగా ప్రతిపక్ష నేత హొదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగులు చేపడుతున్న ఆందోళన కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగభద్రతకు హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యను పరిష్కరిస్తామంటూ భరోసాను ఇచ్చారు. ఏడాది గడిచినా ఆ హామీ ఉసేత్తకపోవడంతో తిరిగి ఎస్ఎస్ఏ ఉద్యోగులు డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెకు దిగారు. దీంతో కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో బోధించేవారు లేకపోవడంతో విద్యా బోధన కుంటుపడిపోతోంది. పరీక్షల సమయం సమీపిస్తుండటంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు.

**నిలిచిన బోధన..**

సమగ్ర శిక్ష పరిధిలోకి వచ్చే కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న బోధన సిబ్బంది సమ్మెబాట పట్టారు. దీంతో జిల్లాలోని 15 కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యా బోధన నిలిచిపోయింది. పదవతరగతి, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాల్సిన కీలక సమయమిది. మార్చి5 నుంచి ఇంటర్, మార్చి21 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ తరుణంలో బోధన నిలిచి పోవడంతో విద్యార్థులు తమకు తామే చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలల్లో పాఠాలు బోధించేవారు లేకపోవడంతో విద్యార్థులు, పోషకులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే విద్యార్థుల వార్షిక పరీక్షల ఫలితాలపై తీవ్రప్రభావం పడనున్నది.

**ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్లివే..**

సర్వీసును క్రమబద్ధీకరించాలి, తక్షణమే పేస్కేల్ వర్తింపచేయాలి – జీవిత, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి – ప్రభుత్వ నియామకాల్లో వేయిటేజ్ ఇవ్వాలి – పదవీ విరమణ ప్రయోజనాల కింద రూ.25లక్షలు చెల్లించాలి.

## డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

**సోన్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

లారీ డివైడర్ ఢీకొట్టిన ఘటన మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా వద్ద చోటుచేసుకుంది.. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు.. మహారాష్ట్ర నుంచి కేరళలోని కొచ్చిన్కు ఫైబర్ డోర్స్ లోడుతో లారీ వెళ్తుంది.గంజాల్ టోల్ ప్లాజా వద్ద డ్రైవర్ నిద్రలో జారుకోవడంతో లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈప్రమాదంలో డ్రైవర్కు స్వల్పగాయాలయ్యాయి. లారీ ముందు భాగం నుజ్జునుజ్జయింది. క్లీనర్ అరుణ్ మురుగన్ ఫిర్యాదుతో శనివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.



## ఇటిక్యాలపహాడ్‌లో పులి సంచారం

**బెజ్జూర్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని ఇటిక్యాలపహాడ్ ప్లాంటేషన్ సమీపంలో శనివారం పెద్దపులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్తులు భయాందోళన గురి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి పులి పాదము ద్రికలుగా గుర్తించారు. పులి కదలికలు ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## అసంపూర్తిగా అమ్మ ఆదర్శ పనులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మాత్రం మారడం లేదు. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ కొత్త పథకం పేరుతో ఆయా ప్రభుత్వాలు పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు కోట్ల రూపాయలు వెచ్చించి ఖర్చు చేస్తోంది. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యమో.. అధికారుల పర్యవేక్షణ లోపమో కానీ ఎక్కడ పూర్తిస్థాయిలో పనులు జరిగిన పాపాన పోలేదు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట చేపట్టిన పనులు జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా 6 నెలల క్రితం జిల్లాలో 739 పాఠశాలలను ఎంపిక చేయగా అందులో 446 పాఠశాలల్లో రూ. 17 కోట్ల 74 లక్షలు వెచ్చించి 90 శాతం పనులు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. కానీ గ్రామాల్లో ఎక్కడ కూడా ఆ స్థాయిలో పనులు జరుగలేదు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనులు చేయించాల్సి అధికారులు కమీషన్ మత్తులో పడి పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

**ఇప్పటికీ పూర్తికాని పనులు..**

జిల్లాలో మొత్తం 12 వందలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వాటిలో 739 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. స్థానిక పాఠశాలల్లో కమిటీలు వేసి అమ్మ ఆదర్శ కమిటీల భాగస్వామ్యంతో పనులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. పలు చోట్ల అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులు పనులు చేసినప్పటికీ, మరికొన్నిచోట్ల వారు ఆసక్తి చూపకపోవడంతో అధికారులు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించినట్లు తెలుస్తోంది. ఈ పనుల్లో భాగంగా చేపట్టిన తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, పాడైపోయిన వాటిని బాగు చేయడం కరెంట్ సరఫరా ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం వంటి పనులను పాఠశాలల పునఃప్రారంభం నాటికే పూర్తి కావాల్సి ఉన్నప్పటి కొన్నిచోట్ల కొనసాగుతుండగా, మరికొన్నిచోట్ల అసంపూర్తిగా మిగిలిన ఉన్నాయి.



**మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కరువు..**

అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట చేపట్టిన అభివృద్ధిలో విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేదు. వాంకిడి మండలంలోని రాజుల్ గూడ, గణేష్ పూర్ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ మరుగుదొడ్లకు నాలాలు ఏర్పాటు చేశాడు.. కానీ వాటర్ సరఫరా చేసే వాటర్ ట్యాంక్ ను పిల్లలు చదువుకునే గది ఉంచారు. అలాగే కరెంట్ కనెక్షన్ కూడా ఇంకా ఇవ్వలేదు. చేసిన పనులు సైతం పూర్తి నాసిరకం ఉన్నాయి. బంబార, మినహా మిగతా గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఎక్కడ కూడా పనులు జరుగలేదని స్థానిక గ్రామస్థులు చెబుతున్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక





## కోలాం గిరిజనులకు బాసటగా
# నిలిచిన ఖానాపూర్ ఎమ్మెల్యే

### కుటుంబ సభ్యులతో కలసి కొలాం ఆదివాసీలకు దుప్పట్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సమతలగుండం గ్రామంలోని నిరుపేద కొలాం ఆదివాసీలకు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆయన సతీమణి వెడ్మ దృపద మానవతా దృక్పథంతో నిరుపేదలకు చలి తీవ్రత నుండి రక్షించుకునేందుకు దుప్పట్లతో పాటు నూతన వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా పెరగడంతో కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో పలువురు నిరుపేదలు నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద ఆదివాసీ కోలాం గిరిజనులకు చలి నుండి రక్షించుకునేందుకు దుప్పట్ల తో పాటు వారికి నూతన వస్త్రాలు అందించడం జరిగిందనీ, సమతల గుండం గ్రామంలోని మొత్తం 25 కుటుంబాలకు గాను చలి దుప్పట్లతో పాటు నూతన వస్త్రాలను అందజేశామన్నారు. నిరుపేదల కోసం తన సహాయ శక్తుల కృషి చేస్తామనీ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రతి పేదవాడికి అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామన్నారు. సేవయే లక్ష్యంగా ముందుకు కొనసాగుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సమతల గుండం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ ల్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం కెరమెరి మండలంలోని హట్టి ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ ల్యాబ్ ను ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా తో కలిసి ప్రారంభించారు. గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతులలో బోధించే పాఠ్యాంశాల తో పాటు డిజిటల్ ల్యాబ్ ల ద్వారా అర్థం కాని విషయాలను నేర్చుకుని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించారు. జనవరి 13న నిర్వహించనున్న జంగుబాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా రెవెన్యూ విభాగంలో ఎంపికై 36 మంది గ్రూప్-4 అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు లతో కలిసి నియామక పత్రాలు అందజేశారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో
# నిర్మల్ జిల్లా క్రీడాకారుల ప్రతిభ

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి, రాష్ట్ర స్థాయిలో జరిగిన సీఎం కప్ వెయిట్ లిఫ్టింగ్ 77 కిలోల విభాగంలో సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న బీరవెల్లి గ్రామానికి చెందిన సగ్గం కృష్ణ కూతురు సగ్గం వర్షిని బంగారు పతకం, 102 కిలోల విభాగంలో దస్తురాబాద్ మండలం మున్యాల గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుతున్న కొట్టె రవి కుమారుడు కొట్టె అభిషేక్ కాంస్య పతకాన్ని సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.



# త్వరలో 'విజయసఖి' పాల కేంద్రాలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలోనే మొట్ట మొదటి సారిగా గ్రామీణ ప్రాంతాల్లో 85, పట్టణ ప్రాంతాల్లో 25 విజయ పాల విక్రయ కేంద్రాలు, మహిళా సంఘాల ద్వారా ప్రారంచునున్నట్లు జిల్లా కలెక్టర్ రాజరి షా తెలిపారు. ఈ కేంద్రాలను 'విజయసఖి' పేర నడుపనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో సహాయ కలెక్టర్ అభిగ్యాన్, విజయ డెయిరీ డి.డి మధు సూదన్‌తో కలిసి 'విజయసఖి' నవనా పోస్టర్లను ఆయిన ఆవిష్కరించారు. ఇందిరా మహిళాశక్తిలో భాగంగా, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే కిరాణ వరకం రంగంలో ఉన్న 15 మంది మహిళా బృందాలను గుర్తించామని సహాయ కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 85 బృందులను గుర్తించాలని రవీందర్ రాథోడ్ ఆయన ఆదేశించారు. రూ.25000/- పెట్టుబడితో బ్యాంకు, స్త్రీనిధి, స్వయంగా గానీ ఈ పెట్టుబ కింద సమకూరుస్తా మని, విజయపాలు, పాల ఉత్పత్తుల అమ్మకం ద్వారా ఉపాధి పొందాలని ఆయన ఆకాక్షించారు. త్వరలో ఆదిలాబాద్ బస్టాండ్‌లో విజయ డెయిరీ పార్లర్‌ను మెప్మా ఆధ్వర్యంలో ప్రారంభిస్తామన్నారు.





## నుమాయిష్‌కు పకడ్బందీ
# ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నుమాయిష్ (ఎగ్జిబిషన్)కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నుమాయిష్ నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 5 నుంచి 7 వ తేదీ వరకు మూడు రోజులపాటు 'నిర్మల్ ఉత్సవాలు' పేరుతో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నుమాయిష్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, విద్య, పెయింటింగ్స్, హస్త కళలు, మహిళా స్వయం సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి నుమాయిష్ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ప్రజలందరికీ తెలిసే విధంగా హోర్డింగ్స్ ఏర్పాటు చేసి, కరపత్రాలను పంచాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. చరిత్రకారులతో జిల్లా చరిత్రను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ప్రజలను ఆకర్షించే విధంగా నుమాయిష్ పరిసర ప్రాంతాలను అందమైన లైటింగ్ తో ముస్తాబు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న ప్రజలు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న వస్తువులను ప్రదర్శించేందుకు అనుమతులకై ఆన్ లైన్‌లో తమ పేరును నమోదు చేసుకోవచ్చునన్నారు. ఇతర వివరాల కోసం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి చరవాణి నంబరు 9849913071ను సంప్రదించవచ్చునని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఈఓ పి. రామారావు, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఈడీఎం నదీమ్, డిఎమ్ హెచ్ఓ రాజేందర్, పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మండల పడిపూజ మహోత్సవం

**మందమర్రి, డిసెంబర్ 28 (ప్రభాత సమాచారం)**

మందమర్రిలోని శ్రీ హరిహర దేవస్థానంలో అయ్యప్ప స్వామి మహా మండల పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామి వారికి విశేష అభిషేకములు, శ్రీ అభయ ఆంజనేయ స్వామికి అభిషేకం అనంతరం శ్రీ సంతోషి మాత అమ్మవారి చీరల వేలం నిర్వహించారు. సాయంత్రం మహా మండల పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా హారతి, పవళింపు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం దాత అంజనీ పుత్ర మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి-స్రవంతి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి వల్స సదానందం, అర్చకులు చిమిరాల దామోదరచార్యులు, మాదిరాజు శరత్ శర్మ, మాదిరాజు మధు శర్మ, అయ్యప్ప మాల ధారణ స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

